LVPEI
So that all may see
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

# అనుభవం...

జూలై 2016

## తమ విజయగాథలతో ప్రేరితులను చేస్తున్న మా విద్యార్థి ఉపయోక్తలకు శుభాకాంక్షలు

### 800 గ్రాముల బరువు, ఆర్ఓపీతో పుట్టిన పాఠశాల ఉత్తమ విద్యార్థి



పుట్టిన శిశువుకు 20-30 రోజులలో రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ పరీక్ష చేయవలసిన అవసరాన్ని గురించి డా సుభద్రా జలాలీ రాసిన వ్యాసం చదివిన అబ్దుల్లా కుటుంబం రెండు నెలల పసికందును ఎల్వీపిఇఐకి సత్వరంగా తీసుకువచ్చారు. అబ్దుల్లా ప్రసవతేదీకు ముందే కేవలం 800 గ్రాముల బరువుతో పుట్టాడు. రెటీనా పరీక్షలో రెటీనా వేరుపడటంతో పాటు కంటిలోపల రక్తస్రావం అవుతున్నదని గుర్తించబడింది. అతని ఎడమకంటి స్థితి తీవ్రంగా ఉన్నది. కానీ కుడికంటిలో చూపు తిరిగివచ్చే ఆశ చాలా తక్కువగా ఉన్నది. అత్యంత క్లిష్టమైన "4ఎ దశ మరియు ఆర్వోపీ" కేసయిన అబ్దుల్లా దృష్టి తీక్షణత అనేక లేజర్ శస్త్రచికిత్సల తరువాత, 5 నెలల వయసునుంచీ వాడుతున్న కళ్ళద్దాల సహాయంతో మెరుగుపడి 20/125 అయింది. ఆర్వోపీకి వైద్య చికిత్సతో పాటు అతనికి సంస్థ పునరావాస బృందం అభివృద్ధి జాప్యాలను నివారించడానికి తొలిదశ సేవలను అందించారు. వారు అతనికి సాధారణ పాఠశాలలో ప్రవేశం దొరకడంలో సహాయపడటమేకాక చదువు కొనసాగించడానికి వీలుగా టెలిస్కోపు, మాగ్నిఫయర్లు మరియు ధ్వనిచే ఉత్తేజితమయ్యే పరికరాలను ఉపయోగించడంలో శిక్షణనిచ్చారు.

తగినట్లుగానే అబ్దుల్లా అబ్దుల్ కరీం తన తల్లితండ్రులు, డాక్టర్లు మరియు ఉపాధ్యాయులు తనను చూసి గర్వపడేటట్లు చేసి ఋణం తీర్చుకున్నాడు. 12వ తరగతి పరీక్షలలో సైన్సు విభాగంలో 97% మార్కులు సాధించి పి ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూలు టాపర్ అయ్యాడు.

### అరుదైన జన్యుపర సమస్యపై విజయం



బెంగుళూరుకు చెందిన 16 ఏళ్ల ప్రగతి గంకర్ ఒక ఆత్మవిశ్వాసం ఉన్న అమ్మాయి. కేవలం ఒక్క కంటిలో చూపున్న ఆమె గత 13 ఏళ్లుగా ఎల్వీపిఇఐలో చికిత్స పొందుతున్నది. 3 ఏళ్ల వయసులో ఒక చిన్న గాయంవలన ఆమె కుడికన్నులో చూపు పోయి కన్ను ఉబ్బిపోవడంతో ఒక కృత్రిమ కన్ను అమర్చారు. ఒక ఏడాది తరువాత రెండవ కంటిలో కూడా చూపు తగ్గడం ఆమె గమనించింది. స్థానికంగా చేయించిన చికిత్సతో తృప్తిచెందని ఆమె తల్లితండ్రులు ఆందోళనతో హైదరాబాద్ ఎల్వీపిఇఐకి తీసుకుని వచ్చారు. ఇక్కడ జరిపిన పరీక్షలలో ప్రగతికి 'కెరటోగ్లోబస్' అనే ఒక అరుదైన జన్యుపర సమస్య ఉన్నదని గుర్తించారు. ఈ సమస్యలో కార్నియా క్రమక్రమంగా ఉబ్బడంవలన చూపు తగ్గుతుంది. దీనిని కళ్ళద్దాలతో సరిచేయలేము, స్వల్ప గాయంవలన కూడా కార్నియా చిట్లే సంభావన ఉంటుంది.

ప్రగతికి 2004లో కార్నియా మార్పిడి చేసారు. ఆ తరువాత శుక్లానికి శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం ఆమె అనంతర సంరక్షణలో ఉన్నది. తండ్రి శ్రీ కృష్ణారెడ్డి కృతజ్ఞతాపూర్వకంగా "నా కుమార్తె పూర్తిగా అంధురాలు కాకుండా రక్షించిన సంస్థకు, ముఖ్యంగా డా సోమశిలా మూర్తికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని అంటారు. డాక్టరు కావాలనే స్ఫూర్తితో ప్రగతి 10వ తరగతి పరీక్షలలో 92% మార్కులు సాధించింది.